రొట్టె అని కనిపిస్తే అది ప్రభురాత్రిభోజనమేనా? మరీ ఇంత అంధత్వమా?

అసలు ఆదివారం ఆరాధన అనేది బైబిలుది కాదు. అది అన్యులద్వారా (రోమీయుల ద్వార) క్రైస్తవ్యంలో చొప్పించబడినది.

అ.కార్య 20:7 లో వ్రాయబడిన ఆదివారమున మేము రొట్టెవిరచుటకు కూడినప్పుడు అనే మాటను తీసుకుని ప్రతీ ఆదివారం రొట్టె-ద్రాక్షారసం ఇచ్చేస్తున్నారు. అలా అనుకుంటే

మరి ప్రతి దినము రొట్టె విరిచారని ఉంది.

అ.కార్య 2:42 వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి.

2:46 మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై...

మరి ఈ వాక్యం తీసుకుని ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరిచారని ఉంది కదా! మరి ప్రతిరోజు ఇంటింట రొట్టె (ప్రభురాత్రి భోజనం) ఎందుకు చెయ్యడంలేదు? మరి ఇదీ వాక్యమే గదా!

వాక్య జ్ఞానంలేని దైవసేవకులు చేస్తున్న తప్పుడు పనుల్లో ఇది ఒక తప్పుడు పని. యషువ మెస్సీయ ఆయన పరిచర్య కాలములో ఎంతోమందికి రొట్టెలు విరిచి ఆహారంగా పెట్టాడు.

మత్తయి 14:17 వారు ఇక్కడ మనయొద్ద అయిదు రొట్టెలును రెండు చేపలును తప్ప మరేమియు లేదని ఆయనతో చెప్పిరి.

14:19 పచ్చికమీద కూర్చుండుడని జనులకాజ్ఞాపించి, ఆ అయిదు రొట్టెలను రెండు చేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి ఆ రొట్టెలు విరిచి శిష్యులకిచ్చెను, శిష్యులు జనులకు వడ్డించిరి.

మార్కు 8:19 నేను ఆ అయిదువేలమందికి అయిదు రొట్టెలు విరిచి పంచిపెట్టినప్పుడు మీరు ముక్కలు ఎన్ని గంపలనిండ ఎత్తితిరని వారినడిగెను. వారుపండ్రెండని ఆయనతో చెప్పిరి.

మార్కు 8:20 ఆ నాలుగు వేలమందికి ఏడు రొట్టెలు నేను విరిచి, పంచి పెట్టినప్పుడు ముక్కలు ఎన్ని గంపలనిండ ఎత్తితిరని ఆయన అడుగగా వారు ఏడనిరి.

యోహాను 6:9 ఇక్కడ ఉన్న యొక చిన్న వానియొద్ద అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నవి గాని, యింత మందికి ఇవి ఏమాత్రమని ఆయనతో అనగా

యోహాను 6:11 యేసు ఆ రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి కూర్చున్నవారికి వడ్డించెను. ఆలాగున చేపలుకూడ వారికిష్టమైనంత మట్టుకు వడ్డించెను;

యోహాను 21:9 వారు దిగి దరికి రాగానే అక్కడ నిప్పులును వాటిమీద ఉంచబడిన చేపలును రొట్టెయు కనబడెను.

యోహాను 21:13 యషువ వచ్చి ఆ రొట్టెను తీసికొని వారికి పంచిపెట్టెను. ఆలాగే చేపలనుకూడ పంచిపెట్టెను.

ఎమ్మాయి మార్గములో విరిచిన రొట్టె: లూకా 24:20

ఇంటింట విరిచిన రొట్టె: అ.కార్య 2:46,47.

అపోస్తలుడైన సౌలు ఓడలో విరిచిన రొట్టె: అ.కార్య 27:33-35.

ఆదివారమున మేము రొట్టె విరచుటకు కూడనప్పుడు: అ.కార్య 20:7

ఇవన్నీ రొట్టెలే కాని ఇవన్నీ పస్కాకి సాదృశ్యమైన రొట్టెలు కావు. రొట్టే కేవలం వారి సాదారణ ఆహారం. యషువ మెస్సీయ కాలములో రొట్టె విరిచి పెట్టింది కేవలం వారి ఆహారం. యోహాను 6:26 యషువ మీరు సూచనలను చూచుటవలన కాదు గాని రొట్టెలు భుజించి తృప్తి పొందుటవలననే నన్ను వెదకుచున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

కాని పస్కాకి ఆయన విరిచి పెట్టింది ఆయన దేహమనే శరీరమునకు సాదృశ్యమైన రొట్టె. అది సంవత్సరానికి ఒక్కసారే వస్తుంది. అది ఆయన మరణదినానికి సాదృశ్యం.

మత్తయి 26:26 వారు భోజనము చేయుచుండగా యషువ ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను.

మార్కు 14:22 వారు భోజనము చేయుచుండగా, ఆయన యొక రొట్టెను పట్టుకొని, ఆశీర్వదించి విరిచి, వారికిచ్చి మీరు తీసికొనుడి; ఇది నా శరీరమనెను.

లూకా 22:19 పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానివిరిచి, వారికిచ్చి ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను.

యోహాను 13:26. అందుకు యషువ నేనొక ముక్క ముంచి యెవని కిచ్చెదనో వాడే అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు ఇస్కరియోతు యూదాకిచ్చెను;

27. వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యషువ నీవు చేయుచున్నది త్వరగా చేయుమని వానితో చెప్పగా

30. వాడు ఆ ముక్క పుచ్చుకొని వెంటనే బయటికి వెళ్లెను; అప్పుడు రాత్రివేళ.

1 కోరింథీ 5:8 గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము.

10:16 మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట మెస్సీయ రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనము విరుచు రొట్టె తినుట మెస్సీయ శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా?

10:17 మన మందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమైయున్నాము.

11:23 నేను మీకు అప్పగించిన దానిని ప్రభువువలన పొందితిని. సర్వాధికారి అయిన యషువ తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి

11:26 మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల సర్వాధికారి వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు.

11:27 కాబట్టి యెవడు అయోగ్యముగా సర్వాధికారి యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు సర్వాధికారి యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును.

11:28 కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను; ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను.

గనుక ఈ రొట్టె వేరు. బైబిల్లో మీరు చదివిన ఇతర రొట్టెలు వేరు.

ఇప్పుడు అ.కార్య 20:7 వచనములోని సన్నివేశం ఏమిటో చూద్దాం! అపోస్తలుడైన సౌలు మొత్తం మూడు మిషినరీ ప్రయాణాలు చేసాడు. అందులో ఇది మూడవ మిషినరీ ప్రయాణంలోని ఒక సన్నివేశం. ఇది ఆయనకు ఒక వీడ్కోలు మీటింగు.

అపోస్తలుడైన సౌలు యొక్క మూడవ ప్రయాణము:

(సౌలు, లూకా, సోపత్రు, అరిస్తార్కు,

సెకుందు, గాయి, తిమోతి, తుకికు మొ//వారు)

అ.కార్య 18:23.....21:17

1, సిరియాలోని అంతియొకయ ....అ.కార్య 18:22,23

2, గలతీ ....అ.కార్య 18:23

3, ప్రుగియ ....అ.కార్య 18:23

4, ఎఫెసు ....అ.కార్య 19:1-20

5, అసియ ....అ.కార్య 19:22

6, మాసిదోనియకు? ....అ.కార్య 20:1

7, గ్రీసు ....అ.కార్య 20:2

8, సిరియ? ....అ.కార్య 20:3

9, మాసిదోనియకు? ....అ.కార్య 20:3

10, త్రోయ ....అ.కార్య 20:4,5

11, ఫిలిప్పీ విడిచి త్రోయ ....అ.కార్య 20:6

12, అస్సు ....అ.కార్య 20:13,14

13, మితులేనే ....అ.కార్య 20:14

14, కీయొసు ....అ.కార్య 20:15

15, సమొసుకు ....అ.కార్య 20 ;15

16, మిలేతు ....అ.కార్య 20:15

Isaac E. Kusuma

17, కోసు ....అ.కార్య 21:1

18, రోదు ....అ.కార్య21:1

19, పతర ....అ.కార్య 21:1

20, తూరు ....అ.కార్య 21:3

21, తోలెమయి ....అ.కార్య 21:7

22, కైసరియ ....అ.కార్య 21:15

23. యెరూషలేము ....అ.కార్య 21:17

15-20 ఇంగ్లీషు బైబిళ్ళలో అ.కార్య 20:7 ఏమని వ్రాసి ఉందో మీకు తెలుసా?

శనివారము సాయంత్రమున మేము భోజనమునకు కూర్చుండినప్పుడు అని వుంది. కొన్ని బైబిళ్ళలో షబ్బాతులలోని ఒక షబ్బాతున అని ఉంది.

"షబ్బాతులలోని ఒక షబ్బాతున" అంటే మీకు తెలుసా?

పస్కా పండుగ నుండి పెంతెకోస్తు పండుగకు నడుమ ఏడు షబ్బాతులు (ఏడు విశ్రాంతిదినములు) ఉంటాయి. అందులో ఒక షబ్బాతు దినమున అని అర్ధం. అంటే....షబ్బాతు అదే విశ్రాంతిదినం (శనివారం) గడిచిపోయాక వచ్చే ఆదివారం (మత్తయి 28:1)

Acts 20:7 Now on the first day of the weeks,* when the disciples had assembled to break the bread,

This literal translation of Greek words mia sabaton or mia ton sabaton shows that the day which followed the weekly Sabbath was the first of the seven week count to Pentacost, thus identifying this day as the Wave Sheaf Day (Lev 23:10-11, 15-16). **The Byzantine Greek New Testament.**

అ॥కార్య 20:7 అనేకమైన తర్జుమాలలో:

1. దిన్యూ ఇంగ్లిష్ బైబిలు: "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి...."

2. స్టాండార్డ్ వెర్షన్: "సబ్బాతు దినములలో ఒక దినమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

3. ది న్యూటెస్టమెంట్ బై విల్లియం బార్క్లే: "శనివారము సాయంత్రమున మేము భోజనము చేయుటకు కూడినప్పుడు...."

4. గుడ్‌న్యూస్ ఫర్ మోడరన్ మేన్: "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు...."

5. దయాగ్లాట్: (ఒక ఇంటర్ లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్) "సబ్బాతులలో మొదటన, మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

6. ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్చర్స్: "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

7. న్యూ ఇంటర్‌నేషనల్ వెర్షన్ ఇంటర్‌లైనర్ గ్రీకు/ ఇంగ్లిష్ న్యూటెస్ట్‌మెంట్: "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము కూడినప్పుడు...."

8. ది ఇంటర్ లైనర్ హీబ్రూ/గ్రీకు ఇంగ్లీష్‌బైబిలు: "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు........."

9.ది జూయిష్ న్యూ టెస్ట్‌మెంట్: "శనివారము రాత్రి మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు......."

10. ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్: "సబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."

11. నో'గ్రేటర్ లవ బై రుచుంగా పొడైట్: "శనివారము సాయంత్రమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

12. హోలీబైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ.బి.టి.సి: "శనివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

13. ది న్యూటెస్ట్‌మెంట్ ఇన ది లాంగ్వేజ్ టుడే: బై విలియం ఎఫ్. బెక్. "శనివారమున మేము భోజనము చేయుటకు కూడినప్పుడు...."

యూదుల కాలమాన ప్రకారం ఆదివారం అంటే శనివారం సాయంకాలం నుండి., సూర్యాస్తమయము నుండి ప్రారంభమవుతుంది. ఈ క్రింది చార్టు పరిశీలించండి.

శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు)	ఆదివారం పగలు
- సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట - అర్థరాత్రి వరకూ ప్రసంగించుట - మేడ గదిలో అనేక దీపములుండుట - ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట - సౌలు క్రిందికి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట - మరళా రొట్టె విరిచి అంటే ఆహారము తినుట - తెల్లవారు వరకూ విస్తారముగా సంతోషించుట	- సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట - సహోదరులను అస్సులో కలుసుకొనుట - ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట **గమనిక:** సౌలు ఆదివారం పగలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన?
ఆ ది వా రం	

అందువలనే శనివారం రాత్రి అని, ఆదివారం అని వ్రాయబడింది. దీని గ్రహింపులేని అబద్ధబోధకులు, వాక్యమెరుగని అమాయక విశ్వాసులను అడ్డంగా మోసం చేస్తూ వారిని నరకానికి పంపిస్తున్నారు. అయోగ్యంగా తింటున్నారు, త్రాగుతున్నారు గనుకనే అనేకులైన క్రైస్తవులు బలహీనులు, రోగులుగా జీవిస్తున్నారు. విశ్వాసులారా! నేడైనా ఈ సత్యమును మీరు గ్రహించి దుర్బోధకుల వారం వారం రొట్టె-ద్రాక్షారసం కార్యక్రమం నుండి బయటకు రండి. వాక్యంలో అజ్ఞానులుగా ఉండక జ్ఞానము కలిగి జీవించండి. మెస్సీయను నమ్మిన యూదులు వ్రాసుకున్న క్రొత్తనిబంధనలో ఈ వాక్యం ఎలా ఉందో మీరే చూడండి.

Acts 20:7 And on Yom Rishon, when we met for tish (*it was Motzoei Shabbos when there was a Melaveh Malkeh communal meal*), Rav Sha'ul was saying a shiur to them, since he would have to depart early the next day and washaving to extend the message until chatzot halailah

-*Orthodox Jewish Bible*

1వ దినము ఆదివారము	2వ దినము సోమవారము	3వ దినము మంగళవారము	4వ దినము బుధవారము	5వ దినము గురువారము	6వ దినము శుక్రవారము	7వ దినము శనివారము	ఆదివారం
			నీసాన్ 14 మరణించుట	నీసాన్ 15	నీసాన్ 16	నీసాన్ 17 లేచుట	
నీసాన్ 18 1	నీసాన్ 19 2	నీసాన్ 20 3	నీసాన్ 21 4	నీసాన్ 22 5	నీసాన్ 23 6	నీసాన్ 24 7(1వా.వి.ది)	
నీసాన్ 25 8	నీసాన్ 26 9	నీసాన్ 27 10	నీసాన్ 28 11	నీసాన్ 29 12	నీసాన్ 30 13	జీవ్ 1 14(2వా.వి.ది)	
జీవ్ 2 15	జీవ్ 3 16	జీవ్ 4 17	జీవ్ 5 18	జీవ్ 6 19	జీవ్ 7 20	జీవ్ 8 21(3వా.వి.ది)	?
జీవ్ 9 22	జీవ్ 10 23	జీవ్ 11 24	జీవ్ 12 25	జీవ్ 13 26	జీవ్ 14 27	జీవ్ 15 28(4వా.వి.ది)	
జీవ్ 16 29	జీవ్ 17 30	జీవ్ 18 31	జీవ్ 19 32	జీవ్ 20 33	జీవ్ 21 34	జీవ్ 22 35(5వా.వి.ది)	
జీవ్ 23 36	జీవ్ 24 37	జీవ్ 25 38	జీవ్ 26 39	జీవ్ 27 40	జీవ్ 28 41	జీవ్ 29 42(6వా.వి.ది)	
సీవాన్ 1 43	సీవాన్ 2 44	సీవాన్ 3 45	సీవాన్ 4 46	సీవాన్ 5 47	సీవాన్ 6 48	సీవాన్ 7 49(7వా.వి.ది)	
సీవాన్ 8 50 పెంతెకొస్తు							

బైబిల్ కాలమానం ప్రకారం రోజు అనేది సాయంకాలం నుండి మొదలీ మరుసటి సాయంకాలముతో ముగుస్తుంది. అందుకే అపోసలుడైన సౌలు గారి మూడవ మిషనరీ ప్రయానంలో ఇది ఒక వీడుకోలు సన్నివేశం.

షబ్బాతు అయ్యిపోయాక ఆ రాత్రి సౌలు గారి కొరకు వారు ఒక వీడుకోలు మీటింగు ఏర్పాతు చేసారు. అందులో జరిగిన సన్నివేసం ఇది.

ఇప్పుడు చదవంది: అ.కార్య 20:7. ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, సౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడుచుండెను. 8. మేము కూడియున్న మేడగదిలో అనేక దీపములుండెను.

9. అప్పుడు ఐతుకు అను నొక ¸యౌవనస్థుడు కిటికీలో కూర్చుండి గాఢ నిద్రపోయి, పౌలు చాలసేవు ప్రసంగించుచుండగా నిద్రాభారమువలన జోగి, మూడవ అంతస్తునుండి క్రిందపడి చనిపోయిన వాడై యెత్తబడెను 10. అంతట సౌలు క్రిందికి వెళ్లి అతనిమీద పడి కౌగిలించుకొని

మీరు తొందరపడకుడి, అతని ప్రాణమతనిలో నున్నదని వారితో చెప్పెను. 11. అతడు మరల పైకి వచ్చి రొట్టె విరిచి పుచ్చుకొని, తెల్లవారువరకు విస్తారముగా సంభాషించి బయలు దేరెను.

12. వారు బ్రదికిన ఆ చిన్నవానిని తీసికొని వచ్చినప్పుడు వారికి విశేషమైన ఆదరణ కలిగెను.

13. మేము ముందుగా ఓడ ఎక్కి అస్సులో సౌలును ఎక్కించుకొనవలెనని అక్కడికి వెళ్లితిమి. తాను కాలి నడకను వెళ్లవలెనని అతడా ప్రకారముగా మాకు నియమించియుండెను. 14. అస్సులో అతడు మాతో కలిసికొనినప్పుడు మేమతనిని ఎక్కించుకొని మితులేనేకు వచ్చితిమి. 15. అచ్చటనుండి వెళ్లి మరునాడు కీయొసునకు ఎదురుగా వచ్చితిమి. మరునాడు సమొసునకు చేరి ఆ మరునాడు మిలేతుకు వచ్చితిమి. 16. సాధ్యమైతే పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఉండవలెనని సౌలు త్వరపడుచుండెను గనుక అతడు ఆసియలో కాలహరణము చేయకుండ ఎఫెసును దాటిపోవలెనని నిశ్చయించుకొనియుండెను.

ఇదంతా ఆ రాత్రి జరిగిన సన్నివెశమే గాని ఆదివారం పగలు జరిగినది కాదు.

బైబిలు అర్ధం కావాలంటే కనీసం కొంత యూదుల ఆచార విధానాలు + పడికట్లు తెలిసి ఉండాలి. అటులనే బైబిలు క్యాలెందరు కూడా తెలిసిఉంటే వాక్యం బాగుగా అర్ధం కాగలదు. లేకపోతే ఎంతటి గొప్ప భక్తుడైన పప్పులో కాలు వెయ్యాల్సిందే: అలా పప్పులో కాలు వేసిన భక్తులే ఈ వచనాన్ని అపార్ధం చేసుకుని ప్రతి ఆదివారం రొట్టె-ద్రాక్షారసం అని వాళ్ల సంఘాలలో అజ్ఞానంగా ప్రవేశపెట్టారు.

బేసిక్ బైబిలు నాలెడ్జ్ కూడా తెలియని విశ్వాసులు దేవుడ్ని ప్రేమించడం మానేసి వాళ్ళ బోధకులను ప్రేమించుకుంటూ కూర్చుంటున్నారే గాని వాక్యాన్ని కూడా ప్రేమించడం లేదు. వాళ్ళ బోధకుల గొప్ప వాళ్ళ బోధకులను పొగుడుకోవడమే సరిపోతుంది. ఒక ప్రక్క పరలోకం క్షవరం అయ్యిపోతున్నా కానుకోలేని అంధత్వంలో ఉన్నారు. మా పాస్టర్ గారు ఎంత పెద్దవారు, ఎంత అనుభవనీయులు, ఎన్ని దేశాలు తిరిగి సువార్త చేస్తున్నారో తెలుసా? ఆయనకు తెలియని

మర్మాలు మీకు తెలుసా? అని పిచ్చి పిచ్చి వాగుడు వాగుతూ ఉంటారు. అవివేక క్రైస్తవ జనాంగమా! మీరు పాస్టర్లను ప్రేమించడం మానేసి పరమతండ్రిని ప్రేమించదం నేర్చుకోండి. అప్పుడు గాని మీకు బైబిల్ అర్థం కాదు. మీ వీక్ నెస్ దేవుడికి కూడా తెలుసు: ఒకసారి ఈ వాక్యం చదువుతారా? 1 సమూయేలు 8:7. మీరు ఎవర్ని ప్రేమిస్తున్నారో దేవుడికి తెలియదా? నిజమైన దైవజనులు ఎవ్వరు మమ్మల్ని ప్రేమించండి మాకూడా రండి మాతోనే ఉండంది అని వారు అనరు. పోనీ ఆ సంగతి తెలుసా? న్యాయాధి 8:22,23. అసలు నూటికి 90 మంది క్రైస్తవ బోధకులు సాతాను అనుచరులు అనే సంగతి మీలో ఎంతమందికి తెలుసు? అందుకే బైబిలు మీకు అర్థం కావడం లేదు. అందుకే బైబిలు మీకు అర్థం కావడం లేదు. ఒరిజినల్ బోధకుడు సంవత్సరానికి ఒక్కసారి రొట్టె - ద్రాక్షారసం ఇస్తే ఈ దొంగలందరు వారం వారం, నెలకొకసారి, వాళ్ళకి ఇష్టం వచ్చినప్పుడు, అబద్ధబోధకులైతే ప్రతీ ఆదివారం ఇస్తుంటే జ్ఞానం గలిగిన విశ్వాసి ఎవడైనా ఇంతవరకు వాళ్ళను పసిగట్టారా? మీలాంటివారికి బైబిలు ఏమి అర్థం అవుతుంది? అందుకే ముందు కనీసం బైబిల్ బేసిక్స్ నేర్చుకోవాలి. అందుకే ముందు కనీసం బైబిల్ బేసిక్స్ నేర్చుకోవాలి. యషువ మెస్సీయ ఏ రోజు వాక్యం బోధించాడు? మనం ఏరోజు ఆయన వాక్యాన్ని వినడానికి వెల్తున్నాము? అపోస్తులులు ఏమి బోధించారు? ఏ రోజు ఆరాధించారు? వారు ఏమేమి పండుగలు చేసారు? మనము ఏమి చేస్తున్నాము. మనం చేస్తున్న పనులన్నీ వాక్యానికి సరిపోతున్నాయా? అని పరిశీలించుకోవాలి. వాళ్ళు ఉపయోగించిన క్యాలెండరు ఏమిటి మనం వాడుతున్న క్యాలెండరు ఏమిటి అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? కనీసం ఇప్పుడైనా ఆలోచించండి.

ప్రియ సహోదర, సహోదరీలారా! బైబిలు + బైబిలు పండుగలు మీకు అర్థం కావాలంటే ముందు మీరు బైబిలు క్యాలెండరు సంగతి తెలుసుకోండి.

	బైబిలు నెలలు బైబిలు రిఫరెన్సులు	పండుగలు	
1	నీసాన్/ఆబీబ్.........(30) ఎస్తేరు 3:7 మార్చి-ఏప్రిల్	పస్కా పండుగ పులియని రొట్టెల పండుగ	యషువ మెసీయ చనిపోయిన దినము ప్రభురాత్రి భోజనము
2	జీఫ్/ ఇయ్యార్.........(29) 1.రాజులు 6:1 ఏప్రిల్-మే		
3	సీవాన్.....................(30) ఎస్తేరు 8:9 మే-జూన్	వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ)	పెంతెకోస్తు పండుగ
4	తమ్మూజ్.................(29) జెకర్యా 8:19 జూన్-జూలై		
5	అవ్.........................(30) యిర్మీయా 52:12 జూలై-ఆగష్టు		
6	ఏలూల్...................(29) నెహెమ్యా 6:15 ఆగష్టు-సెప్టెంబర్		
7	ఏతనీం/టిష్రీ ....(30) 1 రాజులు 8:2 సెప్టెంబర్-అక్టోబర్	జ్ఞాపకార్థశృంగధ్వనిపండుగ పాపప్రాయశ్చిత్తర్థదినము పర్ణశాలల పండుగ అంత్యమహాదినము	యషువ మెసీయ పుట్టిన దినము
8	బూల్/మార్హెస్వాన్.....(29) 1 రాజులు 6:38 అక్టోబర్-నవంబర్		
9	కిస్లేవ్........................(30) జెకర్యా 7:1 నవంబర్-డిశెంబర్		
10	టెబెత్.....................(29) ఎస్తేరు 2:16 డిశెంబర్-జనవరి		
11	శెబాట్......................(30) జెకర్యా 1:7 జనవరి-ఫిబ్రవరి		
12	ఆదార్ ....(29) ఎస్తేరు 3:13 ఫిబ్రవరి-మార్చి		

Isaac E. Kusuma

Passover dates 26-34 A.D.

The following astronomical data in the first three columns below was obtained from the U.S. Naval Observatory Astronomical Applications Department. The pertinent file may be accessed on the Internet at
http://aa.usno.navy.mil/data/docs/SpringPhenom.html .

Note. The times of day given in the second and third columns have been adjusted +2 hours from U.S. Naval Observatory figures to account for the difference between *Jerusalem Israel* and *Greenwich England* (universal) time.

It should also be noted that the first evening of a visible crescent moon (column 4) *always* occurs only minutes after sundown, which is at the very beginning of a new day on the Hebrew calendar. This Hebrew day correlates to the *following* day on our Gregorian calendar as noted in the chart below (column 5). Column 6 is Passover dates for the given years.

Year	Vernal Equinox	Astronomical New Moon Conjunction	First evening of visible crescent	Date of the first of Nisan	14th day of Nisan (Passover)
		(On date, or first after vernal Equinox)	(Gregorian calendar. Midnight to midnight)	(Beginning at sundown the evening before...)	(Beginning at sundown the evening before...)
26 A.D.	Fri. Mar. 22, 0*	Sat. Apr. 6, 7 a.m.	Sun. Apr. 7	Mon. Apr. 8	Sun. Apr. 21
27 A.D.	Sun. Mar. 23, 6 a.m.	Wed. Mar. 26, 7 p.m.**	Fri. Mar. 28	Sat. Mar. 29	Fri. Apr. 11
28 A.D.	Mon. Mar. 22, noon	Tues. Apr. 13, 2 p.m.	Wed. Apr. 14	Thurs. Apr.15	Wed. Apr. 28
29 A.D.	Tues. Mar. 22, 6 p.m.	Sat. Apr. 2, 7 p.m.**	Mon. Apr. 4	Tues. Apr. 5	Mon. Apr. 18
30 A.D.	Wed. Mar. 22, 0*	Wed. Mar. 22, 8 p.m.***	Fri. Mar. 24	Sat. Mar. 25	Fri. Apr. 7
31 A.D.	Fri. Mar. 23, 5 a.m.	Tues. Apr. 10, 2 p.m.	Wed. Apr. 11	Thurs. Apr.12	Wed. Apr. 25
32 A.D.	Sat. Mar. 22, 11 a.m.	Sat. Mar. 29, 10 p.m.**	Mon. Mar. 31	Tues. Apr. 1	Mon. Apr. 14
33 A.D.	Sun. Mar. 22, 5 p.m.	Fri. Apr. 17, 9 p.m.**	Sun. Apr. 19	Mon. Apr. 20	Sun. May 3
34 A.D.	Mon. Mar. 22,11 p.m.	Wed. Apr. 7, 2 p.m.	Thurs. Apr. 8	Fri. Apr. 9	Thurs. Apr. 22

మన ఎలోహీం మరియు సర్వాధికారి యషువ మెస్సీయ నిజమరణ పునరుత్థాన దినములు

→మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు (72 గం॥లు)←

యోనా 1:17, మత్తయి 12:40

రోజు ప్రారంభం : రాత్రి ముందు పగలు తరువాత ఆది 1:5, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9 (పగలు 12 గం॥లు)

నీసాను 14		నీసాను 15		నీసాను 16		నీసాను 17		నీసాను 18	
రాత్రి	పగలు	రాత్రి	పగలు	రాత్రి	పగలు	రాత్రి	పగలు	రాత్రి	పగలు
పస్కా ఆచరించుట గెత్సెమనెలో ప్రార్థించుట ఆ రాత్రి పట్టబడుట	మ్రానుపై వ్రేలాడుట మరణించిన సమయం సమాధి చేయబడిన సమయం	మొదటి దినము		రెండవ దినము		మూడవ దినము	పునరుత్థానుడైన సమయం	ఖాళీ సమాధి	ఉదయం మత్తయి : 28:5-10 మార్కు 16:2-8 లూకా 24:1-12 యోహాను 20:1-18 సాయంత్రం మత్తయి : 28:16-20 లూకా 24:13-53 యోహాను 20:19-25
బుధవారము		గురువారము		శుక్రవారము		శనివారము		ఆదివారము	
పస్కాను సిద్ధపరుచు దినం సంఖ్యా 28:16 లేవి 23:5, మార్కు 15:42 లూకా 23:54 యోహాను 19:14-42 **మరణదినము**		పులియని రొట్టెల పండుగ విశ్రాంతిదినము లేవి 23:7, సంఖ్యా 28:18 మార్కు 15:42, లూకా 23:54		సుగంధ ద్రవ్యాలు కొనిన రోజు, మార్కు 16:1 లూకా 23:55		వారపు విశ్రాంతిదినము మత్తయి 28:1 సబ్బాతుని ఆచరించిన దినము లూక 23:56 ప్రభువు దినము మార్కు 2:28, ప్రకట 1:10 **పునరుత్థానదినము**		సూర్యారాధన దినము ఖాళీ సమాధిని దర్శించినదినము మార్కు 16:9-20 వచనములు ప్రాచీన ప్రతులలో లేవు	

Designed by : Cell: 98493 85038
Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253, E.G.Dist., A.P., India

యషువ మెస్సీయ శిష్యులకు యేసుక్రీస్తు నామము తెలియదు

మొదటి శతాబ్దంలో మన ఇండియా దేశమునకు వచ్చిన మెస్సీయ శిష్యుడైన తోమా యషువ మెస్సీయ నామమునే బోధించెను

మొదటి శతాబ్దం

BC 04 : యషువ మెస్సీయ జననం (పర్ణశాలల పండుగ)
AD 31 : యషువ మెస్సీయ మరణం (పస్కా పండుగ)
ఆయన జీవించినది $33^{1/2}$ సం॥లు
ఆయన సేవ చేసినది $3^{1/2}$ సం॥లు
మెస్సీయ శిష్యుల లేఖ అ॥కార్య 15:23-35

క్రొత్త నిబంధన పుస్తకములు వ్రాయబడిన కాలము :

1. 45-50 .... యాకోబు
2. 49-52 .... గలతీ పత్రిక
3. 50 .... మత్తయి సువార్త
4. 51 .... 1థెస్సలోనీక పత్రిక
5. 51 .... 2 థెస్సలోనీక పత్రిక
6. 56 .... 1 కొరింథీ పత్రిక
7. 57 .... 2 కొరింథీ పత్రిక
8. 57, 58 .... రోమా పత్రిక
9. 60 .... లూకా సువార్త
10. 60 .... అపోస్తలు కార్యములు
11. 60 .... ఎఫిస్సీ పత్రిక
12. 60 .... ఫిలిప్పీ పత్రిక
13. 60 .... కొలస్సీ పత్రిక
14. 60 .... హెబ్రీ పత్రిక
15. 60 .... ఫిలేమోను పత్రిక
16. 64 .... 1 తిమోతి పత్రిక
17. 65 .... తీతు పత్రిక
18. 65 .... 1 పేతురు పత్రిక
19. 66 .... 2 పేతురు పత్రిక
20. 67 .... 2 తిమోతి పత్రిక
21. 68 .... మార్కు సువార్త
22. 68 .... యూదా పత్రిక
23. 85-90 .... యోహాను సువార్త
24. 90-95 .... 1యోహాను పత్రిక
25. 90-95 .... 2 యోహాను పత్రిక
26. 90-95 .... 3 యోహాను పత్రిక
27. 95-100 .... ప్రకటన గ్రంథం

AD 1380 John Wycliffe

2-5వ శతాబ్దం

హెబ్రీ బైబిలు (అ॥కార్య 21:40, 22:1, 26:14)
ఆయన పేరు : యషువ హ మెషియాక్
అరామయిక్ బైబిలు : యెషువ మెస్సీయ
గ్రీకు, లాటిన్ వల్గేట్ బైబిల్స్ : ఈసు క్రిస్తి
405 జెరోమ్ లాటిన్ వల్గేట్ : ఈసు క్రిస్తి
నోవ వల్గేట్ బైబిలు : ఈసు క్రిస్తి
లాటిన్ వల్గేట్ బైబిల్ : ఈసు క్రిస్తి
బిబ్లియ సాక్రా వల్గేట్ : ఈసు క్రిస్తి

C 1400-1468
Johannes Gutenberg

మూడు భాషలలో వ్రాయబడెను : యోహాను 19:20

1. హెబ్రీ : యషువ హ నర్జ్రీ మెలెక్ హ యహూదిమ్
2. గ్రీకు : యషువ హ నజరోయస్ హు బసిలియస్ టియోడయన్
3. రోమా : యషువ నజరీనస్ రెక్స్ ఇదోరమ్ (YNRI (INRI))

Martin Luther



1455 Gutenberg Bible



13-16 వ శతాబ్దం

1380 జాన్ విక్లిఫ్ న్యూటెస్టమెంట్ : ఈసస్ క్రీస్ట్
(మొట్టమొదటి చేతి ప్రతి ఇంగ్లీషు బైబిలు)
1455 గూటెన్ బర్గ్ న్యూటెస్టమెంట్ : ఈసస్ క్రీస్ట్
1519 ఇరాస్మస్ బైబిల్ (గ్రీకు/లాటిన్) : ఈసస్ క్రీస్ట్
1522 మార్టిన్ లూథర్ న్యూటెస్టమెంట్ : ఈసస్ క్రీస్ట్
1535 మైల్స్ కోవర్‌డేల్ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1537 మాథ్యూ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1541 గ్రేట్ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1549 టిండేల్ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1550 స్టెఫనాస్ బైబిలు గ్రీకు : ఈసోస్ క్రిస్తోస్
1551 టావర్‌నర్స్ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1552 జగ్స్ టిండేల్ న్యూటెస్టమెంట్ : ఈసస్ క్రీస్ట్
1557 జెనెవా బైబిలు : ఈసస్ క్రీస్ట్
1568 బిషప్స్ బైబిలు : ఈసస్ క్రీస్ట్
1569 స్పేనిష్ "బేర్" బైబిలు : ఈసు క్రీస్ట్
1582 డవేరీమ్స్ : ఈసస్ క్రీస్ట్
1583 జెనెవా బైబిలు : ఈసస్ క్రీస్ట్
1599 హట్టర్ పోలీగ్లాట్ : ఈసస్ క్రీస్ట్
1611 కింగ్ జేమ్స్ వెర్షన్ : ఈసస్ క్రైస్ట్
1624 టెక్స్‌టస్ రెసిప్టస్ : ఈసస్ క్రిస్తో

compiled and designed by
Bro Isaac E.Kusuma
website : www.aotle-india.org
e-mail : isaacekusuma@gmail.com

William Carey

18-20 వ శతాబ్దం

1709 మొదటి ఇంగ్లీష్ అమెరికన్ బైబిల్ : జీసస్ క్రైస్ట్
1712 తెలుగు బైబిలు తర్జుమా మొదలు పెట్టుట
1715 తమిళ బైబిలు తర్జుమా (జీగెన్‌బాగ్ చేసెను)
1719 బెంజిమన్ షూల్జ్ తర్జుమాను కొనసాగించెను
1727 తెలుగు బైబిలు (క్రొ.ని) తర్జుమా (బెంజిమన్ షూల్జ్)
1731 జాన్ విక్లిఫ్ బైబిలు (ప్రింట్ అవ్వుట)
1732 తెలుగు బైబిలు (పా.ని) తర్జుమా (బెంజిమన్ షూల్జ్)
1795 కెప్టెన్ డాట్స్ తర్జుమా చేసెను
1805 విలియం కేరి, మార్ష్‌మన్, వార్డు అను త్రిమూర్తులు
1799-1834 విలియం కేరి
1804 బ్రిటీష్ అండ్ ఫారీన్ బైబిలు సొసైటీ
1818 తెలుగు క్రొ.ని (ప్రింట్ అవ్వుట) యేసు క్రీస్తు
(ఆనందరాయరు అనే బ్రాహ్మణుడు తర్జుమా చేసెను)
1831 ఆదికాండము తెలుగులో ప్రచురించబడెను
1838 లూకా సువార్త (సి.పి. బ్రౌన్) ప్రచురించెను
1844 సువార్తలు అ॥కార్యలు రోమా ప్రచురించబడెను
1857 పాత నిబంధనను ముద్రించిరి
1881 తెలుగు బైబిలు బాప్టిస్ట్ వారు
1903 రైట్ బ్రదర్స్ విమానమును తయారు చేసిరి
1904 ప్రస్తుతం తెలుగువారు వాడుతున్న బైబిలు
1911 సవరించబడిన బైబిలు
1924 నవనిబంధన (లక్కవరం జమీందారు)
1941 తెలుగు రిఫరెన్సు బైబిలు
1953 వాడుకలో ఉన్న బైబిలు

చిత్రలేఖ BVRM ISR 9550 85 85 85 KEDAR 9550 86 86 86

A.D. 31 సంవత్సరము పస్కా - పెంతెకోస్తు వరకు గల దినములు

72 గంటలు (యోనా 1:10, మత్తయి 12:39,40)

మొదటి దినము యోమ్ రిషోన్ ఆదివారము	రెండవ దినము యోమ్ షనీ సోమవారము	మూడవ దినము యోమ్ ష్లిషీ మంగళవారము	నాల్గవ దినము యోమ్ రెవీ బుధవారము	ఐదవ దినము యోమ్ కమిషి గురువారము	ఆరవ దినము యోమ్ షెషి శుక్రవారము	ఏడవ దినము యోమ్ షబ్బాత్ శనివారము
వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) లేవి 23:15-21, అపో॥కా॥ 2:1, 20:16, 1 కొరింథి 16:9 ఖోడేష్మిక్రా (పరిశుద్ధ సమాజపు దినము) లేవి 23:7,8; మత్తయి 27:62, మార్కు 15:42, లూకా 23:54, యోహాను 19:31			నీసాన్ 14 ఏప్రిల్ 25 పస్కాపండుగ మరణము	నీసాన్ 15 ఏప్రిల్ 26 పు.రో. ప - 1 ఖోడేష్మిక్రా	నీసాన్ 16 ఏప్రిల్ 27 పు.రో. ప - 2	నీసాన్ 17 ఏప్రిల్ 28 పు.రో. ప - 3 పునరుత్థానము
1 నీసాన్ 18 ఏప్రిల్ 29 పు.రో. ప - 4	2 నీసాన్ 19 ఏప్రిల్ 30 పు.రో. ప - 5	3 నీసాన్ 20 మే 1 పు.రో. ప - 6	4 నీసాన్ 21 మే 2 పు.రో. ప - 7 ఖోడేష్మిక్రా	నీసాన్ 22 మే 3 5	నీసాన్ 23 మే 4 6	నీసాన్ 24 మే 5 7
నీసాన్ 25 మే 6 8	నీసాన్ 26 మే 7 9	నీసాన్ 27 మే 8 10	నీసాన్ 28 మే 9 11	నీసాన్ 29 మే 10 12	నీసాన్ 30 మే 11 13	జీవ్ 1 మే 12 14
జీవ్ 2 మే 13 15	జీవ్ 3 మే 14 16	జీవ్ 4 మే 15 17	జీవ్ 5 మే 16 18	జీవ్ 6 మే 17 19	జీవ్ 7 మే 18 20	జీవ్ 8 మే 19 21
జీవ్ 9 మే 20 22	జీవ్ 10 మే 21 23	జీవ్ 11 మే 22 24	జీవ్ 12 మే 23 25	జీవ్ 13 మే 24 26	జీవ్ 14 మే 25 27	జీవ్ 15 మే 26 28
జీవ్ 16 మే 27 29	జీవ్ 17 మే 28 30	జీవ్ 18 మే 29 31	జీవ్ 19 మే 30 32	జీవ్ 20 మే 31 33	జీవ్ 21 జూన్ 1 34	జీవ్ 22 జూన్ 2 35
జీవ్ 23 జూన్ 3 36	జీవ్ 24 జూన్ 4 37	జీవ్ 25 జూన్ 5 38	జీవ్ 26 జూన్ 6 39	జీవ్ 27 జూన్ 7 40	జీవ్ 28 జూన్ 8 41	జీవ్ 29 జూన్ 9 42
సీవాన్ 1 జూన్ 10 43	సీవాన్ 2 జూన్ 11 44	సీవాన్ 3 జూన్ 12 45	సీవాన్ 4 జూన్ 13 46	సీవాన్ 5 జూన్ 14 47	సీవాన్ 6 జూన్ 15 48	సీవాన్ 7 జూన్ 16 49
సీవాన్ 8 జూన్ 17 50 పెంతెకోస్తు పండుగ						

మన వెబ్సైట్ : www.aotle-india.org
ఇ-మెయిల్ : isaacekusuma@gmail.com
పర్సనల్ ఫోన్ : 98493 85038
ఫ్రీ ఫోన్ : 92989 03470 (మిస్ కాల్ ఇవ్వండి మేమే చేస్తాం)

అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ ఎలోహిం
చొప్పలివారిగ్రూప్పు, మలికిపురం-533 253 తూ॥గో॥జిల్లా

బ్రదర్. ఐజక్ ఇ. కుసుమగారు
'సత్యమునకై పోరాటం' పత్రిక ఎడిటర్

- సత్యాన్వేషులైన మీరు పరిశుద్ధ లేఖనములలోని మీకు ఇంతవరకు తెలియని అనేకమైన మర్మములను, సత్యములను తెలుసుకొనుటకై తరలిరండి. అబద్ధబోధకుల బారినుండి మిమ్మును మీరు రక్షించుకొని, ఎదుటివారి రక్షణకై మాదిరిగా జీవించుటకై రండి.

Acts 20:7 Now on the first day of the weeks,* when the disciples had assembled to break the bread,

- This literal translation of Greek words mia sabaton or mia ton sabaton shows that the day which followed the weekly Sabbath was the first of the seven week count to Pentacost, thus identifying this day as the Wave Sheaf Day (Lev 23:10-11, 15-16).

The New Testament In Its original order

The Byzantine Greek New Testament **page 537**